



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
సెప్టెంబరు 23, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## కాళేశ్వరం వృథా కాదు..

### కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని నిరూపించింది మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచా రం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అదే ప్రాజెక్టు వ్యవస్థను ఉపయోగించుకుం టోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో కుంగిన మూడు పిల్లర్లను చూపుతూ మొత్తం ప్రాజెక్టు మీద రూ.లక్ష కోట్లు వృథా అయినట్లు ప్రజలను తప్పుదోవ

(మిగతా 2వ పేజీలో)



## ఎమ్మెల్యేలూ.. జర జాగ్రత్త!

కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

జాగ్రత్తగా పనిచేస్తే రెండోసారి కూడా అధికారం మనదే..

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత తీసుకోవాలి

గత 9 నెలల్లో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేశా..

కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేస్తే కచ్చితంగా అవకాశాలు లభిస్తాయని వ్యాఖ్య

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యేలకు వివరించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో జాగ్రత్తగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావు ఇవ్వొద్దని, ముఖ్యంగా అధికారుల పోస్టింగ్‌ల విషయంలో జోక్యం చేసుకోకుండా ఉంటే మంచిదని స్పష్టం చేసినట్టు తెలిసింది. గత ప్రభుత్వంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడటం, పోస్టింగుల విషయంలో జోక్యం చేసుకోవడం వల్లే ఓటమి పాలయ్యారని వ్యాఖ్యానించినట్టు సమాచారం. అందువల్ల ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా పనిచేసుకుంటే.. రెండోసారి కూడా అధికారంలోకి వస్తామని పేర్కొన్నట్టు తెలిసింది. టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ బాధ్యతల స్వీకారం నేపథ్యంలో.. ఆయనకు అభినందనలు తెలిపేందుకు ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో సీఎల్పీ సమావేశమైంది. ఈ కార్యక్రమంలో మహేశ్‌కుమార్ గౌడ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సన్మానించారు. మహేశ్‌గౌడ్ నియామకంపై పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీలో సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది నెలల్లో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లే బాధ్యతలను పార్టీ నేతలు తీసుకోవాలని కోరారు. "పీసీసీ అధ్యక్షుడిగా నా ఆధ్వర్యంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం. లోక్‌సభ సీట్లు గెలిచాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారికి పదవులు ఇచ్చాం. కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో కచ్చితంగా అవకాశాలు వస్తాయి. నిబద్ధత కలిగిన నాయకుడు కాబట్టే మహేశ్ గౌడ్‌కు పీసీసీ అధ్యక్ష పదవి వచ్చింది. బీసీల కులగణన చేయాలన్నది రాహుల్ గాంధీ బలమైన ఆలోచన. ఆయన ఆలోచన మేరకు రాష్ట్రంలో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను

(మిగతా 2వ పేజీలో)



2లో

## 'అమృత్'లో అక్రమాలు తేలకపోతే రాజకీయ సన్యాసం


మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్

అమృత్ పథకం టెండర్లలో స్కాం నిజమే

సీవీసీ లేదంటే హైకోర్టు సీజే దగ్గరకి వెళ్దాం

ఫైళ్లు ముందుపెట్టి విచారణను కోరుదాం

కాంగ్రెస్‌పై మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం



2లో

## నిలబడతాం.. బలపడతాం

మా కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు.. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం

శాంతియుతంగా సమస్యల పరిష్కారం.. భద్రత, సాంకేతికత, వాతావరణ మార్పులు

సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యాలు.. క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ

## మళ్లీ హైడ్రా పంజా


కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడల్లో

అక్రమ నిర్మాణాల కూల్చివేత

రాత్రి వరకు కొనసాగిన ప్రక్రియ



2లో



## లడ్డూ అపచారంపై సిట్ దర్యాప్తు

లడ్డూ అపచారంపై సిట్ దర్యాప్తు..

ఐజీస్థాయి అధికారి నేతృత్వంలో బృందం: సీఎం

వైసీపీ రాగానే ఇష్టానుసారం సభ్యుల నియామకం..

టీటీడీలో 50 మందిని నియమిస్తే కోర్టుకెళ్లాల్సి వచ్చింది

కనిపించినవారందరినీ ఎక్స్-అఫిషియో చేశారు..

అడ్డగోలుగా దర్శనం టికెట్లు అమ్మారు

దీనికి నిరసనగా నేను, పవన్ నాడు ధర్నా చేశాం..

అందరి మనోభావాలూ దెబ్బతిన్నాయి

అన్ని అకౌంట్లూ స్వామి సెటిల్ చేస్తారు: సీఎం

## చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా?



2లో

జగన్‌కు పవన్ సూటి ప్రశ్న.. నెయ్యి కల్తీని ఆయన ఎలా సమర్థిస్తారు?

జంతువుల కొవ్వు కలపడం దుర్మార్గం.. అయోధ్యకూ అవే లడ్డు పంపారు

ఏ మతంపై దాడి జరిగినా స్పందిస్తాం.. వైసీపీ హయాంలో టీటీడీలో అవకతవకలు

గత ఐదేళ్లలో 219 ఆలయాలు అపవిత్రం.. వైసీపీ తప్పులకు ఫుల్ స్టాప్ పెట్టాలి

నెయ్యి కల్తీకి గత టీటీడీ బోర్డుదే బాధ్యత.. సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిపై విచారణ జరగాలి

## భూ పరిహారం వీలైనంత త్వరగా చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వాలదే ఆ బాధ్యత: సుప్రీం



2లో

# గ్రామం సుభిక్షంగా ఉండాలంటే బొడ్రాయి పండుగ జరగాలి

- గ్రామస్తుల అభీష్టం మేరకే బొడ్రాయి పండుగ నిర్వహిద్దాం
- సంస్థాన్ లో రోడ్డుకు సమానంగా ఉన్న బొడ్రాయి...
- శ్రీ రామలింగేశ్వర దేవాలయం తరహాలోనే బొడ్రాయి పునర్నిర్మాణం జరగాలి
- అప్పుడే గ్రామానికి మంచిదంటున్న పెద్దలు




(గోల్లూరి గణేష్ సాగర్ / వార్త మిర్రర్ ప్రతినిధి)

గ్రామం సుభిక్షంగా ఉండాలంటే బొడ్రాయి పండుగ నిర్వహించాలని, అప్పుడే గ్రామానికి మంచి జరుగుతుందనిపలువురు ప్రముఖులు సూచిస్తున్నారు. గ్రామస్తుల అదృష్టం మేరకే బొడ్రాయి పండుగను నిర్వహిద్దామని పేర్కొన్నారు. రోడ్డుకు సమాంతరంగా బొడ్రాయి ఉండడం గ్రామానికి మంచిది కాదని, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం తరహాలో బొడ్రాయి పునర్నిర్మాణం జరగాలని కోరుకుంటున్నారు. అప్పుడే గ్రామానికి మంచి జరుగుతుందని, గ్రామ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని యువజన సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, కుల సంఘాలు, రాజకీయాలకతీతంగా గ్రామ పెద్దలు ఏకమై బొడ్రాయి పండుగ నిర్వహణపై గ్రామంలో సమావేశాలను నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. ప్రజాభిప్రాయం మేరకు బొడ్రాయి పండుగ నిర్వాహణపై చర్చించి, ఏకాభిప్రాయంతో పండుగను నిర్వహిస్తే గ్రామానికి మంచిదని అంటున్నారు.

## గ్రామ ప్రజల కోరిక మేరకు బొడ్రాయి నూతనంగా నిర్మిద్దాం



సంస్థాన్ నారాయణపురం గ్రామంలో బొడ్రాయి పండుగ విషయంలో గత వారం రోజులుగా "వార్త మిర్రర్" దినపత్రికలో ప్రచురిస్తున్న బొడ్రాయి పండుగ నోచుకోని సంస్థాన్ " పేరిట బొడ్రాయి పండుగను జరుపుకోవాలన్న గ్రామ పెద్దల నిర్ణయాలు ,గ్రామ కుల సంఘాల నాయకుల ప్రత్యేక ఇంటర్వ్యూలతో వారి వాదనలు వినిపించడం జరిగింది. గ్రామంలో బొడ్రాయి పండుగపై చర్చలు తీవ్రస్థాయిలో రావడంతో బొడ్రాయి పండుగ నిర్వహణపై మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దృష్టికి వెళ్లడంతో ఆయన కూడా సానుకూలంగా స్పందించారు. గ్రామ ప్రజలలో బొడ్రాయి పండుగ నిర్వహించాలని కోరిక బలంగా ఉంటే తప్పకుండా గ్రామ మంచి కోసం గ్రామంలోని పెద్దలతో, కుల సంఘాల నాయకులతో కలిసి మాట్లాడి బొడ్రాయి పండుగను జరుపుకునేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నడి చౌరస్తాలో ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని ఎలా పునర్నిర్మాణం చేపట్టామో అలాగే గ్రామంలో బొడ్రాయి ని పునర్నిర్మించి, పండుగను నిర్వహించే ప్రయత్నం చేద్దామని పేర్కొన్నారు..

**- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**



## యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పెద్దల నిర్ణయం మేరకు కమిటీ వేద్దాం

నారాయణపురం గ్రామంలో బొడ్రాయి పునర్నిర్మించి బొడ్రాయి పండుగను నిర్వహించడానికి మన గ్రామ పెద్దలు నిర్ణయం తీసుకోవాలి. సాంప్రదాయ పద్ధతులలో పండగను నిర్వహించాలి కనుక వారి నిర్ణయానికి కట్టుబడి గ్రామంలోని కుల సంఘాల నాయకులను, యువజన సంఘాల నాయకులను కమిటీగా ఏర్పాటు చేసి బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించవచ్చు . బొడ్రాయి పండుగను నిర్వహించకపోవడం వల్లనే వర్షాలు పడటం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. మన గ్రామానికి అపకీర్తి ఎందుకు, మన జానకమ్మ చెరువు నిండితే ఎన్నో గ్రామాలకు పంట పొలాలకు నీళ్లు అందుతాయి. గ్రామంలోని పెద్దలంతా కలిసి బొడ్రాయి పండుగపై నిర్ణయం తీసుకుంటే అందరూ కలిసి వస్తారని ఘనంగా నిర్వహించుకోవచ్చు.

**- నారాయణపూర్ మాజీ ఎంపీపీ**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి**
**గుత్తా ఉమా దేవి ప్రేమ్ చందర్‌రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం గ్రామంలో బొడ్రాయిని పునర్ నిర్మించాలి. రోడ్డుకు సమానంగా ఉండడం వలన తొక్కుడులో బొడ్రాయి ఉంది .ఎవరైనా చనిపోయిన సందర్భంలో ఆ దారిన వెళ్లేటప్పుడు శవం పై చెల్లె బొంగులు కూడా బొడ్రాయిలో పడడం చూస్తున్నాము. అది గ్రామానికి మంచిది కాదు. గ్రామం సుభిక్షంగా ఉండాలంటే , గ్రామ పండుగలను నిర్వహించడం మంచిది . గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పునర్మించినట్లుగా గ్రామ పెద్దలు ముందుండి, అందరినీ కలుపుకొని ఒక కమిటీ వేసి బొడ్రాయిని నూతనంగా నిర్మించి గ్రామంలో పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి.

**గ్రామ పురోహితులు, బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ**

## బొడ్రాయి పండుగ నిర్వాహనకు గతంలో ముందుకు రాని కుల సంఘాలు... కుల సంఘాలతో ఓ కమిటీ వేసుకుంటే పండగ చేసుకోవచ్చు



సంస్థాన్ నారాయణపురం గ్రామంలో బొడ్రాయి పండుగ జరగాలని గతంలో కుల సంఘాల నాయకులతో చర్చలు జరిగాయి.. గ్రామంలో 15 కులాలు ఉన్నట్లు ఒక అంచనా. బొడ్రాయి పండుగను జరపాలని కుల సంఘాల సమావేశంలో గంగపుత్ర సంఘం నాయకులు మేము గంగాభవాని జాతరలో ప్రతి ఇంటిలో బియ్యం పోసుకోవడం తో మాకు ఎంతో, కొంత ఖర్చు వస్తుంది. బొడ్రాయి పండుగలో కూడా ఖర్చు పేదవారు భరించలేరని అన్నారు. కుమ్మరి సంఘం నాయకులు శివరాత్రి సందర్భంగా శివాలయంలో జరిగే జాతర తో బోనాలతో మాకు ఖర్చు పెరిగిందని తెలిపారు. గౌడ సంఘం నాయకులు కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య )బోనాలకు ఎంతో ఖర్చు వస్తుందని తెలిపారు. ఇలా గ్రామంలో కులాలకు బోనాల ఖర్చులు కులదేవతల పండుగల ఖర్చులు ఉన్నాయి కాబట్టే బొడ్రాయి పండుగకు ఎవరూ ముందుకు రాలేదు. గ్రామంలో బొడ్రాయి పండుగ నిర్వహించాలంటే ప్రతి కులానికి ముగ్గురు చొప్పున కమిటీ వేస్తే గ్రామంలో బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించవచ్చు.

**- వడ్డేపల్లి రాములు సాగర్, చైర్మన్, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ**

# ఎమ్మెల్యేలూ.. జర జాగ్రత్త!

నియమించాం. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే వారి జనాభాను లెక్కించాల్సిందే. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్ నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఈ కమిటీ సుప్రీం తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి నివేదిక ఇస్తుంది. దేశంపై నాలుగోసారి పట్టు సాధించడానికి మోదీ ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగోసారి గెలవడం కోసమే జమిలి ఎన్నికలు తీసుకువస్తున్నారు. ఈ ప్రతిపాదన పట్ల ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలి.." అని రేవంత్ పేర్కొన్నారు.

**ప్రజల్లో ఉండేవారికే డీసీసీల బాధ్యతలు**

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఈ తొమ్మిది నెలల కాలంలో తాను ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేశానని సీఎం రేవంత్ చెప్పారు. అధికారం కోల్పోయిన అసహనంతో ప్రతిపక్షం తప్పుడు ప్రచారాలు చేస్తోందని, ఆ ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా 27 రోజుల్లో రూ.18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేయలేదని.. తెలంగాణలో చేసి చూపించామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇస్తామని, రాష్ట్రంలో ఎక్కడున్నా రేషన్ తీసుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. ప్రజల్లో ఉన్న వారికే కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవులు వస్తాయన్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు వారానికి రెండు సార్లు తమ జిల్లాలో పర్యటించాలని సూచించారు.

# నిలబడతాం.. బలపడతాం

వాషింగ్టన్, సెప్టెంబరు 22: "క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం" అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. "ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో-పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్ల)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు.

# మళ్లీ హైడ్రా పంజా

సర్వే నంబర్ 12లో నిర్మిస్తున్నట్లు గుర్తించామని ఆమె స్పష్టం చేశారు. కాబట్టి ఎలాంటి కోర్టు స్టే ఆర్డర్ కూల్చివేతల ప్రక్రియలకు అడ్డుకాదని చెప్పారు. కిష్టారెడ్డిపేట్‌లో సర్వే నంబర్ 164లో మూడు భవంతుల నిర్మాణాలు జరిగాయని, వాటిని కూడా తొలగిస్తున్నట్లు తెలిపారు. కిష్టారెడ్డిపేట్‌లో సర్వే నంబర్ 164లో ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేశారని వారికి నోటీసులు ఇచ్చి తొలగిస్తున్నామని స్పష్టం చేశారు. కూల్చివేత ప్రక్రియకు ముందే హైడ్రా, రెవెన్యూ అధికారులు ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని ప్రభుత్వ భూమి పరిధిలోకి వచ్చే ప్రాంతాన్ని పరిశీలించి కూల్చివేతలకు ఉపక్రమించారు. సామాన్య ప్రజలకు, పరిసర నివాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కూల్చివేతల్లో ఒక డాక్టర్ భవనం కూడా ఉండటం గమనార్హం. మరో భవనం ఏపీలోని ఒక ఎమ్మెల్యేకు సంబంధించిందని చెబుతున్నారు.

# చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా?



ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్ష పడాల్సిందే. చర్చి, మసీదులో ఇలా జరిగితే దేశం అల్లకల్లోలం అయిపోయేది. ప్రపంచం అంతా మాట్లాడేది. గ్లోబల్ న్యూస్ అయ్యేది. అదే హిందువులకు జరిగితే మాట్లాడకూడదా? సెక్యులర్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందా? హిందువులకు మనోభావాలు ఉండవా? ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం. గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను. తిరుమలలో జరిగిన విధంగా ఒక చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా? ఒక మసీదుకు జరిగితే ఊరుకుంటావా? మరి తిరుమలలో అపవిత్రం జరిగితే ఎందుకు మాట్లాడకూడదని అంటున్నారు? మేము మాట్లాడతాం. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఏ మతం మీద దాడి జరిగినా మాట్లాడతాం. సనాతన ధర్మంపై దాడి జరిగినా మాట్లాడుతాను. తిరుమల ఘటనలో దోషులకు కఠిన శిక్ష పడాల్సిందే. ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, అపచారాలపై విచారణ జరగాలి. దోషులను శిక్షించాలి. నిన్న మీడియా ప్రతినిధులు సీబీఐ విచారణకు ఈ కేసు తీసుకువెళ్తారా అని అడిగారు. కేబినెట్‌లో చర్చ జరిగే విధంగా చూసి, దీనిపై నిర్ణయం తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా మేము సహకరిస్తాం. తిరుమలలో జరిగిన ఘటన భవిష్యత్తులో జరగకుండా చూసేలా మా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని పవన్ స్పష్టం చేశారు. "నెయ్యి కల్తీపై గత టీటీడీ బోర్డు బాధ్యత వహించాలి. నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఇతర పాలక వర్గంపై విచారణ జరగాలి. తప్పులు చేస్తే మాది ఉపేక్షించే ప్రభుత్వం కాదు. టీటీడీ బోర్డు ఉన్నది ధర్మాన్ని పరిరక్షించడానికి మాత్రమే. దర్శనం టికెట్లు మీ వారికి ఇచ్చుకోవడానికో, మీ ఇష్టానికి కాంట్రాక్టులు ఇవ్వడానికో కాదు" అని పవన్ అన్నారు.

**ఒక్కరూ ప్రశ్నించలేదు**

"తిరుమలో ప్రతి రోజు దాదాపు 15వేల కిలోల నెయ్యి వినియోగిస్తారు. కిలో నెయ్యి తయారీకి దాదాపు రూ.వెయ్యి ఖర్చవుతుంది. అలాంటిది రూ.360కే వస్తుందని మధ్యవర్తి చెబితే క్వాలిటీ చెక్ చేయకుండా ఎలా తీసుకుంటారు.? స్వామివారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే అధికారులు, బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడలేదు? వైసీపీ అంటే భయమా? లేక సుబ్బారెడ్డి అంటే భయమా? ఉద్యోగులు మౌనంగా ఉండి మహా అపరాధం చేశారు. ఈ అపరాధంతో నాకు సంబంధం లేకపోయినా ప్రాయశ్చిత్త దీక్ష తీసుకుంటున్నాను. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేశారు. ఐదుగురు కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనానికి వస్తే రూ.50వేలు వసూలు చేసి బిల్లు మాత్రం రూ.500 చొప్పునే ఇచ్చారు. తప్పు జరుగుతోందని వేలెత్తి చూపినా వైసీపీ నాయకులు పట్టించుకోలేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రసాదాల నాణ్యత తగ్గిపోయింది. లడ్డూను కూడా కల్తీ చేశారు. గత ప్రభుత్వంలో 219 ఆలయాలను అపవిత్రం చేశారు. రథాలు తగలబెట్టారు. రామతీర్థం ఆలయంలో రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేశారు. దోషులను పట్టుకోలేకపోయారు. వైసీపీ తప్పులకు ఫుల్ స్టాప్ పెట్టాలి. దాడులు జరుగుతున్నప్పుడు చూస్తూ కూర్చోవడం కూడా తప్పే. ధర్మాన్ని పాడు చేసే హక్కు ఎవరికి లేదు. పగ, ప్రతీకారం తీర్చుకునే ప్రభుత్వం కాదు మాది" అని పవన్ అన్నారు.

# 'అమృత్'లో అక్రమాలు తేలకపోతే రాజకీయ సన్యాసం

**మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్**
**అమృత్ పథకం టెండర్లలో స్కాం నిజమే**
**సీవీసీ లేదంటే హైకోర్టు సీజే దగ్గరికి వెళ్దాం**
**ఫైళ్లు ముందుపెట్టి విచారణను కోరుదాం**
**కాంగ్రెస్‌పై మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం**

ముఖ్యమంత్రి భార్యకు సృజన్‌రెడ్డి బంధువు కాదు, ఆమెకు స్వయానా సోదరుడని మంత్రి చెప్తున్నారు. భార్య తమ్ముడు బావమరిది కాకుండా ఇంకేమి అవుతాడో పొంగులేటి చెప్పాలి. ఒక్క రూపాయి అవినీతి జరిగినా, రూ.8,888 కోట్ల అవినీతి జరిగినా ఈ చట్టం వర్తిస్తుందనే విషయం ఆయన తెలుసుకోవాలి. ఇప్పటికైనా జరిగిన తప్పును సీఎం ఒప్పుకొని అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి.

**-మాజీ మంత్రి కేటీఆర్**



హైదరాబాద్, సెప్టెంబర్ 22 : కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ టెండర్ల విషయంలో మంత్రి పొంగులేటి విసిరిన సవాలును స్వీకరిస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అమృత్ పథకం టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. వెంటనే కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) లేదంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో ఆదివారం పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. 'నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇద్దరం కలిసి హైకోర్టు సీజే దగ్గరకి పోదాం.. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఏం జరగలేదు అంటే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. హైకోర్టు సీజే దగ్గరికి రావడానికి మంత్రిగారికి ఇబ్బంది ఉందంటే డేట్, టైం ఫిక్స్ చేయండి ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదాం. మంత్రిగారికి, ముఖ్యమంత్రికి ఒకటే చెప్తున్నా.. ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయాలి' అని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న ఫైల్స్‌తో పాటు ఇప్పటి టెండర్ల వ్యవహారం వివరాలు సీవీసీ లేదా రిటైర్డ్ జడ్జి ఎదుట ఉంచుదామని, న్యాయంగా తీర్పు చెప్పిన తర్వాత తాను చెప్పింది అబద్ధమంటే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం చేస్తానని స్పష్టంచేశారు. పొంగులేటి గతంలో కాంట్రాక్టర్‌గా ఉంటే ఉండొచ్చు కానీ ఈ రోజు మంత్రిగా ఉండి కాంట్రాక్టులు సంపాదించడం ముమ్మాటికి చట్టవ్యతిరేకమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ టెండర్ల వ్యవహారంలో అవినీతి జరిగిందని సీఎంతోపాటు మంత్రి పొంగులేటికి కూడా తెలుసని పేర్కొన్నారు. కేవలం రెండు కోట్ల లాభం ఉన్న బామ్మర్ది కంపెనీకి రూ.1000 కోట్ల కాంట్రాక్టు ఇచ్చి అవినీతి జరగడం లేదంటే ఎవరైనా నమ్ముతారా? అని ప్రశ్నించారు.

ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్‌తోపాటు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లను కూడా తాను ప్రస్తావించిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి ఆగమేఘాలమీద ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహిం చారని తెలిపారు. ముఖ్యమంత్రి భార్యకి సూదిని సృజ న్‌రెడ్డి బంధువు కాదు, ఆమెకు స్వయానా సోదరుడని, భార్య తమ్ముడు బావమరిది కాకుండా ఇంకేమి అవుతా డో పొంగులేటి చెప్పాలని నిలదీశారు. ఒక్క రూపాయి అవినీతి జరిగినా, రూ. 8,888 కోట్ల అవినీతి జరిగినా ఈ చట్టం వర్తిస్తుందనే విషయం ఆయన తెలుసుకోవా లని సూచించారు. ఇప్పటికైనా జరిగిన తప్పును సీఎం ఒప్పుకొని జరిగిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని సూచించారు. పొంగులేటి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే రాజీనామా చేయాల్సి వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని, ఈ బరితెగింపు మాటలు మానివేయాలని సూచించారు. లేకుంటే గతంలో అశోక్ చౌహాన్, యడ్యూరప్ప, సోనియాగాంధీ పదవులు పోయినట్టు మీ పదవులు కూడా పోతాయని హెచ్చరించారు.



## అనాధ ఆశ్రమంలో నిరాడంబరంగా సినీ హీరో కార్తికేయ జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్,22 సెప్టెంబర్సినీ హీరో కార్తికేయ గుమ్మికొండ జన్మదిన వేడుకలను ఎల్బీనగర్ హస్తినాపురం డివిజన్లోని జడ్పీ రోడ్ లో గల శ్రీ కీర్తన వృద్ధులు,బాలుర మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిరాడంబరంగా జరుపుకున్నారు. వృద్ధులు, చిన్నారుల మధ్య సినీ హీరో కార్తికేయ కేక్ కట్ చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఆశ్రమంలో చిన్నారులు కంప్యూటర్ విద్యను నేర్చుకొని కావలసిన పరికరాలను విరాళంగా అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హీరో కార్తికేయ మాట్లాడుతూ చిన్నారులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి ఆత్మ విశ్వాసంతో తమ వంతు కృషి చేయాలని అన్నారు. అనాధలు ఆత్మనిత భావాన్ని తమ దరిన చేరనీయ వద్దని సూచించారు. బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలోఎంతో విలువైందని గుర్తు చేశారు. జీవితంలో ఉన్నతకి చేరుకున్న తర్వాత తమ వంతుగా ఇతరులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మికొండ విఠల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ రజిని విఠల్ రెడ్డి, డైరెక్టర్ లోహిత్ రెడ్డి, అకాడమిక్ డీన్ రాజశేఖర్, సీఈవో శేషారావు, కీర్తన ఫౌండేషన్ నిర్వాహకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## నివేదిత వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 22రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత ఆశ్రమంలో పితృపక్షాల సందర్భంగా రాయికల్ మండల మాజీ ఎంపీపీ ఉత్కం రాధా సాయ గౌడ్ లు తమ పెద్దల జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా రాధా సాయగౌడ్ మాట్లాడుతూ తమ తల్లి తండ్రితో సమానమైన వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, పెగ్గర్ల రాజేశ్వర్ గౌడ్, గాడిపెల్లి అంజాగౌడ్ హరిప్రియ దంపతులు, కొల్లూరు వేణు, అనుపురం లింబాద్రిగౌడ్, తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వ కార్యాలయాలో ధోబీ పోస్టులు రజకులకే కేటాయించాలి - గోపి రజక

### - నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి - సి.బాలప్ప

వికారాబాద్, సెప్టెంబర్ 22(వార్త మిర్రర్)వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ బిచ్చల్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సి.బాలప్ప , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్ జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య అధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రజక సంఘం నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,అన్నారం సాయిలు ముఖ్యఅతిథులగా హాజరై మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక డేలీ కూలి పని చేస్తున్నారు, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడ్డాయన్నారు కుటుంబాలకు భారమైతున్నారు. చదువుకు కోచింగ్ లకు తెచ్చిన అప్పులు తీరక ముంబై లాంటి మహానగరాలకు వలసపోతున్నారు కావున గ్రామాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ 70 వేల ఉద్యోగాలతో మెగా డిఎస్సీ వేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కోడంగల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ లో ధోభి పోస్టులు పెంచి నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోడంగల్ మండల ఇంచార్జీ మోహన్,మొగులయ్య,పెద్ద నరసప్ప,రామప్ప,ఆశప్ప,చిన్న నర్సప్ప తదితరులు పాల్గొన్నారు




## హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో టైగర్స్ కుంగ్- ఫు కరాటే జిల్లా స్థాయి పోటీలు

### - గ్రాండ్ మాస్టర్ కె. శివ కోటి చేతుల మీదుగా బెల్టులు, ప్రశంస పత్రాలు అందుకున్న విద్యార్థులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో టైగర్స్ కుంగ్–ఫు జిల్లాస్థాయి బెల్టు గ్రేడింగ్, టెస్ట్ ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 70 మంది. కరాటే విద్యార్థులు పైగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రాండ్ మాస్టర్ కె. శివకోటి అకాడమీ రాష్ట్ర సెక్రెటరీ మాస్టర్ ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు చదువుతోపాటు యుద్ధకళ కుంగ్ –ఫు మాస్టర్ ఆర్ట్స్ వంటి విద్యను ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కుంగ్ –ఫూ నేర్చుకోవడం వలన మంచి ఆరోగ్యం, ఆత్మరక్షణ, క్రమశిక్షణ, శరీరత్వం ధృవత్వం, మంచి మేధస్సు, గుండె ధైర్యం, మన పైన ఎవరైనా దాడి చేసినప్పుడు మనకు మనము రక్షించుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాస్టర్ కె శివకోటి, మునుకుంట్ల శివ గౌడ్, ఎస్ .విజయ్ ,కె. బాలాజీ , శిక్షణ విద్యార్థులు ప్రశంస పత్రాలు అందుకున్న విద్యార్థులు .మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రాష్ట్ర సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై వచ్చే నెల 6న బతుకమ్మ సంబురాలు



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22 తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఘనంగా నిర్వహించాలని మహిళా సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానం చేసింది. ఆదివారం గచ్చిబౌలిలోని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర మహిళా సంఘం కార్యవర్గ సమావేశంలో బతుకమ్మ వేడుకల నిర్వహణపై చర్చించారు. మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరై మార్గ నిర్దేశం చేశారు. వచ్చే నెల 6వ తేదీ ఆదివారం రోజు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా సంఘాల నాయకురాళ్లతో పాటు హైదరాబాదులో ఉన్న ప్రధాన ప్రాంతీయ సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలను ఈ ఉత్సవాలలో భాగస్వాములను చేయాలని రాష్ట్ర మహిళా సంఘం నిర్ణయం తీసుకుంది. సగర బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర మహిళా మంత్రులు శ్రీమతి సీతక్క, శ్రీమతి కొండ సురేఖ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి లను ఆహ్వానించాలని రాష్ట్ర సగర మహిళా సంఘం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో తెలంగాణ సగర రాష్ట్ర మహిళా సంఘం గౌరవ సలహాదారులు అమృత సగర, రాష్ట్ర కోశాధికారి సూర జయమ్మ సగర, ఉపాధ్యక్షురాలు జ్యోతి సగర, సంయుక్త కార్యదర్శిలు పిండి గడ్డ హేమలత సగర, గాయత్రి సగర, కార్యనిర్వాహక కార్యదర్శి కౌకుంట్ల లక్ష్మి సగర, భాగ్యలక్ష్మి సగర, మూసాపేట సగర మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి సగర, అంజయ్య నగర్ అధ్యక్షురాలు మంజుల సగర, ఫిలింనగర్ సంఘం నాయకురాలు స్వప్న సగర తదితరులు హాజరయ్యారు.

# మగవారి కష్టాలు.... పగవారికీ కూడా రావద్దు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 22 కౌమారంలో మీసాన్నీ, యవ్వనంలో రోషాన్నీ.. గిఫ్ట్బాక్సులో పెట్టి మరీ అందించిన టెస్టోస్టిరాన్ హఠాత్తుగా సహాయనిరాకరణ చేస్తుంది. హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఆ రసిక శిఖామణిని ఉత్తుత్తి మన్మథుడిగా మార్చేస్తుంది. ప్రతి యాభైమంది పురుషుల్లో ఒకరు టెస్టోస్టిరాన్ టెస్టులో విఫలం అవుతున్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఈ శారీరక, మానసిక, లైంగిక ఆరోగ్య సంక్షోభానికి అనేక కారణాలున్నా.. జీవనశైలి లోపాన్నే ప్రధాన ముద్దాయిగా బోన్లో నిలబెడుతున్నారు వైద్య నిపుణులు.ఇతను.. అతనేనా? ఒకటో నంబరులా నిటారుగా ఉండేవాడు. ఇప్పుడేమో, ప్రశ్నార్థకంలా ఓ పక్కకి వాలిపోయాడు. వేడి తగ్గింది. వాడి మాయమైంది. ఆత్మవిశ్వాసం ఆవిరైంది. కండబలం కరిగిపోయింది. పెద్ద వయసూ కాదు. తీవ్ర అనారోగ్యాలూ లేవు. అయినా ఎందుకిలా? చిత్తుగా ఓడిపోయిన మత్తగజంలా? ఊహించని ఆ మార్పు అతడినీ కుంగదీస్తోంది. ఎంత మథనపడ్డాడో, ఎన్ని నిద్రలే రాత్రులు గడిపాడో ఏ ఆడపిల్లో అయితే అక్కకో, చెల్లికో చెప్పుకుని బరువు దించేసుకుంటుంది. నాలుగు కన్నీళ్లు రాల్చి నిశ్చింతగా నిద్రపోతుంది. అతనేమో చెట్టంత మగాడాయె! ఏకంగా తన పురుషత్వమే ప్రమాదంలో పడిందని ఎలా చెప్పుకుంటాడు పాపం? మొహమాటం పక్కనపెట్టి ఆ ప్రయత్నమూ చేశాడు.ఇంటర్నెట్లో సెర్చ్ చేస్తే మగ మెనోపాజ్.. ఆండ్రోపాజ్ లక్షణమని సమాధానం వచ్చింది. ఊబకాయం వల్ల కావచ్చని ఒకరూ, మధుమేహం దాడి చేసిందని మరొకరూ జోస్యం చెప్పారు. అన్నీ నిజాలు కాదు. అలా అని, అబద్ధాలూ కావు. అం సత్యాలు. అరకొర సమాచారాలు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నాక కానీ స్పష్టత రాలేదు.. టెస్టోస్టిరాన్ లోపమని. ప్రతి యాభైమంది పురుషుల్లో ఒకరికి ఈ సమస్య ఉన్నట్టు తాజా అధ్యయనాల్లో వెల్లడైంది. నిన్న మొన్నటి వరకూ టెస్టోస్టిరాన్ లోపాన్ని పెరిగే వయసుతో ముడిపెట్టేవారు. నడివయసు సంక్షోభంగా చిత్రించేవారు. ఇప్పుడు, పాతికేళ్ల యువకుల్లోనూ కనిపిస్తోంది. మగతనానికి బండగుర్తుటెస్టోస్టిరాన్.. పురుషుడికి మగతనాన్ని ప్రసాదించే దమ్మున్న హార్మోను. ఆమె నుంచి అతడిని వేరుచేసే స్పష్టమైన విభజన రేఖ. కండబలాన్నిచ్చి భౌతికంగా శక్తిమంతుడిని చేస్తుంది. గుండెబలాన్నిచ్చి ఉద్వేగ పరంగానూ బలవంతుడిగా మారుస్తుంది. తొంభై అయిదుశాతం టెస్టోస్టిరాన్ హార్మోన్ వృషణాల్లోనే తయారవుతుంది. మిగతా ఐదుశాతాన్ని అడ్రినల్ గ్రంథి సిద్ధం చేస్తుంది. ఈ ప్రాజెక్టు మొత్తాన్నీ మెదడు ఒంటిచేత్తో నియంత్రిస్తుంది. అబ్బాయిలు కౌమారంలోకి ప్రవేశించగానే.. మీసాలూ గడ్డాలూ మొలవడం, పీలగా ఉన్న గొంతు కాస్త గంభీరం మారిపోవడం, లేలేత శరీరం దృఢంగా తయారుకావడం.. టెస్టోస్టిరాన్ ప్రభావాలే. ప్రతి డెసీలీటరు రక్తంలో 300 నానోగ్రాముల కంటే తక్కువ మోతాదులో టెస్టోస్టిరాన్ హార్మోను ఉన్నప్పుడు.. దాన్ని 'హైపోగోనాడిజం'గా పరిగణిస్తారు. పురుషుడిలోని టెస్టోస్టిరాన్ స్థాయిని నిర్ధారించడానికి చిన్నపాటి రక్తపరీక్ష సరిపోతుంది. మగాడికి నలభై దాటాక ఏడాదికి ఒక శాతం చొప్పున టెస్టోస్టిరాన్ ఊట మందగిస్తుంది. ఆరుపదుల తర్వాత మరింత వేగంగా పడిపోతుంది. కానీ, నేటితరం విషయానికి వచ్చేసరికి నాలుగు పదులు నిండకుండానే నిండుకుంటోంది. వృత్తి ఉద్యోగాల ఒత్తిడి, వేళాపాళాలేని భోజనాలు, నిద్రలేమి.. తదితర జీవనశైలి సమస్యలు ప్రధాన కారణాలని చెబుతున్నారు. ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహం మొదలైన రుగ్మతలూ దీనికి తోడవు తున్నాయి. తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి,ఊర్కొండ సెప్టెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండలంలోని గుండ్లగుంట పల్లి గ్రామానికి చెందిన కొండపల్లి నాగయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుడి కుటుంబానికి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం అంత్యక్రియల ఖర్చుల కోసం బిజెపి నాయకుల ద్వారా రూ"5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కప్పేర శ్రీనివాసులు, ధర్మరాజు,రమేష్, యాదగిరి,ఆంజనేయులు,లక్ష్మయ్య,సాయిలు,దిలీప్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ కార్పొరేటర్ల బృందంతో లక్నో స్టడీ టూర్ కి వెళ్లిన హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్

ఎల్బీనగర్,22 సెప్టెంబర్గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేటర్ల బృందం లక్నోకి అధ్యయన యాత్ర చేస్తున్నారని హస్తినాపురం కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ తెలిపారు. ముఖ్యంగా ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం హైదరాబాద్ నగరంలో ప్రజల సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి ట్రాఫిక్ పారిశుద్ధ్యం పై అవగాహన తెచ్చుకోవడం మౌలిక వసతులు మెరుగుపరచు కోవడానికి లక్నో నగరం చేస్తున్న మెలుకవలను తెలుసు కోవడం మన హైదరాబాద్ నగరంలో వాటిపై అధ్యయనం చేసి ప్రవేశపెట్టడం గురించి తెలుసు కోవడం ముఖ్య ఉద్దేశమని కార్పొరేటర్ భానుత్ సుజాత నాయక్ తెలిపారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ద్యాప నిఖిల్ రెడ్డి.

కల్వకుర్తి,ఊర్కొండ సెప్టెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలంలోని గుండ్లగుంటపల్లి గ్రామానికి చెందిన కొండపల్లి నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భవిష్యత్తులో వీరికి అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకుల ద్వారా తక్షణమే రూ"5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ నాయకులు కొండపల్లి కొండల్,కోటేశ్వర్, సాయికుమార్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



## నేడు కొత్త చట్టాలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే

మిర్యాలగూడ సెప్టెంబర్ 22:–( వార్త మిర్రర్)

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నూతన కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ ఈ నెల23 సోమవారం అన్ని పట్టణ, మండల, పారిశ్రామిక కేంద్రాలలో కొత్త చట్టాల ప్రతుల దగ్ధం, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి తెలిపారు ఆదివారం స్థానికంగా లారీ డ్రైవర్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని ముఖ్యంగా వారి సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు ప్రభుత్వం నుంచి అందే పథకాలు సౌకర్యాలు పొందేందుకు వీలుంటుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం అన్ని కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం 4 కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని వాటి ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తించకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా నేడు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కోమల నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు సత్యనారాయణ సైదులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా 1994- 95 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు

సంస్థాన్ నారాయణపూర్, సెప్టెంబర్ 22(వార్త మిర్రర్)



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం నరేందర్ మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకున్న మిత్రులు 1994–95 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రుల సహకారంతో వారి కుటుంబానికి 25055/– రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పున్నం యాదగిరి, రాపోలు రాజేష్, సూర్కంటి రాజురెడ్డి, సురకంటి మధు, వందనం నగేష్, పొట్ట సత్తయ్య( కోతుల పురం మాజీ సర్పంచ్ ), వీరమళ్ళ అంజయ్య, ఉబ్బు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం ధర్మం కోసం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి

### ఓ బి సి మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22సంస్థాన్ నారాయణపురం మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం లో భాగంగా చిమిర్యాల, గుడిమల్కాపురం, కొత్తలాపురం, కొత్తగూడెం కంకణాలగూడెం తిరిగి సభ్యత్వాలు చేయించడం జరిగింది ఈ సందర్భంగా ఓబీసీ మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం "ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు, ఈ కార్యక్రమం లో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, ఓ బి సి మండల అధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బీరప్ప బిజెపి కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

# అక్రమ వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

## పోలీస్, ప్రెస్ అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు

**- జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపిఎస్**

ములుగు, సెప్టెంబర్22, వార్త మిర్రర్ ,

ఏటూరు నాగారం మరియు మంగపేట గ్రామాలకు చెందిన పళ్ళ రాంబాబు, పల్నాటి సతీష్, వద్ది కార్తీక్, మల్లెల కమలాకర్, వావిలాల జనార్ధన్ మరియు తాడూరు మధుకర్ అను వ్యక్తులు, పోలీస్, ప్రెస్ రిపోర్టర్లము అని, అందులో వద్ది కార్తీక్ అనే వ్యక్తి తన చేతిలో స్టీలు రాడ్డు పట్టుకుని అతను పోలీస్ కానిస్టేబుల్ అని, అయ్యవారి పేట నుండి ఎటురునాగరం వెళ్తున్న వ్యానును ఆపి,సద్దాం హుస్సేన్ %తీ/శీ% ఏటూరునాగారం అను వ్యక్తిని, 20వేల రూపాయలు ఇవ్వాలని లేకుంటే స్టీల్ రాడు తో చంపుతామని బెదిరించి నారు. అలాగే ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి కేసు పెడతాము అని బెదిరిస్తు%శీ%డగా, అతను దిగి చూడగా, వాళ్ళందరూ ఏటూరునాగారం మరియు మంగపేట అని గమనించి అటుగా వస్తున్న లారీలను చూసి, అతను అరవగా వాళ్ళందరూ అక్కడినుండి వారి వాహనాలలో పారిపోయినారు. . సద్దాం హుస్సేన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియజేయునది ఏమనగా చట్ట వ్యతిరేకంగా అక్రమ వసూళ్లకు పాల్పడితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ లు ఎవరూ కూడా వాహనదారుల వద్ద అక్రమంగా వసూళ్లకు పాల్పడరని పోలీస్ ప్రతిష్ట దెబ్బతీసేలా కొందరు పోకిరీలు పోలీసులమని వసూళ్లకు పాల్పడుతున్నారని అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగిందని .ఇక పై ఎవరు కూడా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చట్ట ప్రకారం తరలిస్తున్న వాహనదారులు ఎవరు కూడా భయపడవద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు తెలియపరచాలని ఎస్పీ కోరడం జరిగినది.



## కుల సంఘాల భవనాలు

## నిరుపేదలకు ఆసరాగా ఉండాలి. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ,సెప్టెంబర్ :-22 (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ లో గౌడ సంక్షేమ సంఘం భవనం నిర్మాణ పనులు ఆర్థిక లేమితో ఆగిపోవడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి 10 లక్షల రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో భవన పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరూ కలిసి కట్టుగా ఐకమత్యంతో ఉండాలని భవన నిర్మాణానికి మా వంతు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని అన్నారు.. అలాగే కుల సంఘాల భవనాలను కేవలం మీటింగ్ ల కోసమే అనట్టుగా కాకుండా సంఘంలోని పేద కుటుంబాలకు ఆసరాగా వారి వివాహాలకు, శుభకార్యాలకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు .

## సిఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- బంజార ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 22:-( వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి చొరవ చూపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత దశరథనాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో ఆశ పెట్టుకున్నారని వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రావాల్సిన 4 డిఎలలో కనీసం దసరా కానుకగా కనీసం రెండు మంజూరు చేయాలని కోరారు. పండుగకు ముందు ప్రకటించి అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వాటిపై ఉద్యోగ సంఘాలతో చర్చించి వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి అమలు పరిచేలా తగిన చొరవ చూపాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ కార్డులు షరతులు లేకుండా కార్పొరేట్ వైద్యశాలలు వైద్యమందించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల ముందు బదిలీలు చేసిన రెవిన్యూ, పంచాయతీ రాజ్ ఉద్యోగులు, తహసీల్దార్, ఎంపిడిఓలను పూర్వస్తానాలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖలలో అర్హత వున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు గోపీనాయక్, జంలానాయక్, సైదా నాయక్, లాలునాయక్, మక్లా నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.



## ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటుదక్కడ హర్షనీయం

**మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కల్లెట్ల నర్సింగ్ సాగర్**

కర్మన్ ఘాట్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22

ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దాకడం తెలుగువారు గర్వించదగ్గ విషయమని అన్నారు ఈ శుభ సందర్భంలో వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు మెగా ఫ్యాన్స్ రాష్ట్ర నాయకులు కల్లెట్ల నర్సింగ్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తన నటనతో రెండు తెలుగు రాష్ట్రాల్లో నే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న కొణిదెల చిరంజీవి ఈరోజు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో చోటు దక్కించుకోవడం మనందరికీ గర్వకారణం అని ఈ సందర్భంగా మెగాస్టార్ అభిమానులు పండుగ వాతావరణం లో సెలబ్రేషన్లు చేసుకోవాలని తెలిపారు మెగా ఫ్యాన్ రాష్ట్ర నాయకులు కల్లెట్ల నర్సింగ్ సాగర్

# ఎట్టకేలకు తేలిన లాభాల వాటా

**ఖరారు కానీ చెల్లింపు తేదీ**

**లాభాల వాటా లెక్కలపై గందరగోళం**





మందమర్రి సెప్టెంబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం 2023-24ముగిసి, ఆరు నెలల తర్వాత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం కలిసి, రాష్ట్ర ప్రభుత్వంతో కలసి గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన లాభాలపై వెల్లడించి, ఉద్యోగులకు 33 శాతం లాభాల వాటాను ప్రకటించడం జరిగింది. దీనితో లాభాల వాటా పై గందరగోళం ముగియగా, ఇక చెల్లింపే తర్వాయి అనుకున్నారు. కానీ ఈ క్రమంలో ఒకవైపు అనుకున్న టార్గెట్ సాధించినందున 4701కోట్లను నికర లాభాలుగా యాజమాన్యం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి మండలి సభ్యులు ప్రకటిస్తూ, అందులో నుండి గత సంవత్సరం కన్నా ఒక శాతం లాభాల వాటాను పెంచి ఉద్యోగులకు లాభాల వాటా 33 శాతం చెల్లించనున్నట్లు ప్రకటిస్తూ, దీనితో ప్రతి కార్మికుడికి సరాసరిన 1,90,000 వరకు వస్తాయని అంచనాగా చెప్పారు. మిగిలిన 2281 కోట్ల లాభాలను సంస్థ అభివృద్ధి, విస్తరణ పేరిట అంటూ పక్కన పెడుతున్నామని వివరణ ఇచ్చారు. ఇక్కడే కార్మికులు అయోమయానికి గురవుతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణికి 4701 కోట్ల రూపాయలు నికర లాభం రాగా, అందులో నుండి సింగరేణి విస్తరణ పేరిట 2281 కోట్ల రూపాయలను పక్కనపెట్టి, మిగిలిన 2420 కోట్ల రూపాయల నుండి 33 శాతం అంటే 796 కోట్ల రూపాయలు లాభాల వాటాగా ఉద్యోగులకు దసరా పండుగ లోపు చెల్లించనున్నారు. దీంతో కార్మికునికి సుమారుగా 1,90,000 లాభాల వాటా రూపంలో బోనస్ అందుకోనున్నారు. నికర లాభం 4701 కోట్ల రూపాయల నుండి 33 శాతం లాభాల వాటా చెల్లించినట్లయితే సుమారు 1550 కోట్ల రూపాయలు లాభాల వాటా రూపంలో ప్రతి కార్మికుడికి ఎక్కువ మొత్తంలో లాభాల వాటా రావాల్సి ఉండగా, కానీ 2420 కోట్ల రూపాయల పైనే 33 శాతం ఇవ్వడాన్ని చూసుకుంటే 16 శాతం అవుతుంది కదా అని కార్మికులు అయోమయానికి గురవుతున్నారు. దీనిపై ఎవరికి తోచినట్టు వారే ఒకరినొకరు విమర్శించుకోవడంతో కార్మికులు అయోమయానికి గురవుతున్నారు. చెల్లింపు తేదీపై కుతుహలం సింగరేణి యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు లాభాల వాటా ప్రకటిస్తూనే దసరా పండుగ లోపు కార్మికుల ఖాతాలో లాభాల వాటాను జమ చేయడం జరుగుతుందని ప్రకటిస్తూ, చెల్లింపు తేదీని ప్రకటించకపోవడంతో లాభాల వాటా ఎప్పుడు చెల్లిస్తారనే కుతూహలం కార్మిక వర్గంలో నెలకొంది. దసరా పండుగ లోపు అనగా సెప్టెంబర్ వేతనంతో పాటు అక్టోబర్ లో చెల్లిస్తారా లేదా కార్మికులకు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా దసరా పండుగ ముందు చెల్లించే దసరా పండుగ అడ్వాన్స్ తో తోపాటే చెల్లిస్తారా లేదా పండుగకు కొద్ది రోజులు ముందు చెల్లిస్తారా అనే సంశయం కార్మికుల నుండి వినిపిస్తున్నాయి. లాభాల వాటాపై సింగరేణి వ్యాప్తంగా తీవ్ర చర్చ సాగుతున్న నేపథ్యంలో తొందరగానే లాభాల వాటా చెల్లించి, ఈ గందరగోళానికి తెర దించుతారా, అసలు లాభాల వాటా ఎప్పుడు చెల్లిస్తారు అని కార్మిక వర్గం కుతూహలంగా లాభాల వాటా చెల్లింపుతేది ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. లాభాల వాటాపై విమర్శల వెల్లువ సింగరేణికి వచ్చిన లాభాల్లో నుండి గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ కోసం 2281 కోట్ల రూపాయలు పక్కకు పెడుతున్నామని చెప్పగా, గత ప్రభుత్వాలు ఈ విధంగా ఎప్పుడు చెప్పలేదని, తమ ప్రభుత్వం పారదర్శకంగా చెబుతున్నదని ఒకవైపు కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు చెబుతుండగా, గుర్తింపు సంఘమైన ఏఐటియుసి నాయకులు స్థూల లాభం, ఎన్నికల లాభాలు అంటూ పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. ప్రతిపక్ష కార్మిక సంఘాలు, కార్మికులు మాత్రం నికర లాభాలు 4701 కోట్ల రూపాయలు అని చెప్పినప్పుడు, ఆ లాభాలలో నుండే కార్మికులకు లాభాల వాటాగా సుమారు 1550 కోట్ల రూపాయలు ఇవ్వాలని, అలా కాకుండా 2420 కోట్ల రూపాయల నుండి 33 శాతం పేరిట 796 కోట్ల రూపాయలు ఇవ్వడం ఏమిటని పలుతీర్ల ఒకరినొకరు విమర్శించుకుంటూ పోతున్నారు. అసెంబ్లీలో చేస్తున్న బడ్జెట్ రాజకీయాలు సింగరేణి లాభాలు, కార్మికుల లాభాల వాటాపై చేస్తున్నారా అని మండిపడుతున్నారు. సింగరేణికి నికర లాభం 4701 కోట్ల రూపాయల నుండి లాభాల వాటా 33 శాతం అంటే సుమారు 1550 కోట్ల రూపాయలు వస్తాయని, కేవలం 796 కోట్లు అంటే 16 శాతం మాత్రమే ఉంటుందని లెక్కలతో సహా ఒకవైపు కార్మికులు సోషల్ మీడియాలో చర్చ సాగిస్తున్నారు. దీనిపై యాజమాన్యం కానీ గెలిచిన సంఘాలు కానీ లెక్కలతో కార్మికుల ముందు ఉంచితే ఈ గందరగోళానికి తెరపడే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే డివిడెంట్లు 4 వేల కోట్ల రూపాయలు ఇస్తారా లేదా కార్మికులు పంచే వాటాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే డివిడెంట్లు ఇస్తారా అనేది వేచి చూడాలి.

# తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి



మందమర్రి సెప్టెంబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్రంలోని తలసేమియా, సికిల్ సెల్, హీమోఫిలియా వ్యాధిగ్రస్తుల సమస్యలను సంబంధిత అధికారులతో, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి, వారి సమస్యలు పరిష్కరించాలని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ను తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ నివాసంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ, అదిలాబాద్ జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం రిమ్స్ మెడికల్ కళాశాలలో రక్త ఎక్కించే కేంద్రాన్ని ప్రారంభించాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యం అందించే ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉన్న తలసేమియా, సికిల్ సెల్, హీమోఫిలియో, సికిల్ తాల్ వ్యాధిగ్రస్తులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం డిజబులిటి బిల్లు-2016లో వికలాంగుల గుర్తించిందని, దాని ప్రకారం అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జూన్ 13, 2018 న జిఓ నెంబర్ 5ను విడుదల చేసి, వికలాంగులుగా గుర్తించి, జిఓ ను అమలు చేస్తామన్నారని గుర్తు చేశారు. అయినప్పటికీ జిఓ నేటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారులు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం జిఓ నెంబర్ 5 ను అమలు చేయడం లేదని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఇన్ఫ్యూజ్ పంపులు, డేస్వరాల్ ఇంజక్షన్లు బోన్ మారో మార్పిడి తదితర చికిత్సలు అందేలా ఆరోగ్య శ్రీ పథకంలో చేర్చాలని కోరారు. స్పందించిన ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో మాట్లాడి, తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్సోసైట్స్ హెల్త్ కేర్ అసోసియేట్ వైద్యులు డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ ఓంకార్నాథ్, వారి మిత్రబృందం డాక్టర్ శ్రీధర్ మెట్పల్లి వార్, డాక్టర్ ప్రవీణ్, తలసేమియా పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ గారు జన్మదిన సందర్భంగా "సేవా పక్షోత్సవాలు"



విశాఖపట్నం వార్త మిర్రర్ రోజు పెద్దగంట్యాడ 75వ వార్డు లో భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు జన్మదిన సందర్భంగా "సేవా పక్షోత్సవాలు" సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు బిజెపి ఎస్సీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ ములకలపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ మరియు బీజేపీ సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు పంపిణీ మరియు మెగా మెడికల్ క్యాంపు ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం దంత వైద్య శిబిరం మెడికవర్ హాస్పిటల్ వారిచే బీపీ షుగర్ ఈసీజీ ఉచితంగా చేయబడ్డాయి ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా కర్ణాటక మాజీ ఎంపీ నళిన్ కుమార్ కటీల్ మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ గారు గాజువాక బిజెపి కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి నాదెళ్ల జ్యోతి టీడీపీ యూత్ లీడర్ పులి సురేష్ రెడ్డి జనసేన వార్డు అధ్యక్షులు కోన చిన అప్పారావు మండల అధ్యక్షులు ముసలయ్య వెంకట్రావు నాగేశ్వరావు అప్పారావు వార్డు అధ్యక్షులు గురప్ప రెడ్డి పేర్ల సత్యారావు జీలకర్ర రమణ బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రావు పట్నాయక్ ఏరుకు నాయుడు బిజెపి మహిళా నాయకురాలు యువ శ్రీ భువనేశ్వరి కూటమి నాయకులు ములకలపల్లి పెంటయ్య వంశీ గోవిందా కుమార్ మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## నెస్ట్స్ సభ్యుడిగా ఐఎఎస్

## అధికారి శరత్ నియామకం పట్ల డాక్టర్ మునీర్ హర్షం



మిర్యాలగూడ సెప్టెంబర్ 22:-( వార్త మిర్రర్) రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ శరత్ కి జాతీయస్థాయి కమిటీ నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ట్రైబల్ స్టూడెంట్స్ (నెక్ట్స్) కమిటీలో సభ్యుడుగా ఎన్నికైన సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్ అభినందనలు హర్షం ప్రకటించారు. నెస్ట్స్ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్ కు జాతీయ కమిటీలో చోటు దక్కిడంహర్షణీయమన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (నెస్ట్స్) లో శరత్ ను స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ కేంద్ర గిరిజన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాదిపాటు కమిటీలో సభ్యుడిగా కొనసాగనున్నారు. నెస్ట్స్ కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న స్వయం ప్రతిపత్తి సంస్థ. గిరిజన జనాభా అధికంగా ఉండి, అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించడం కోసం గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. వీటి నిర్వహణ పర్యవేక్షణ, కేంద్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందించడంపై స్టీరింగ్ కమిటీ పనిచేయనుంది. గిరిజన, ఏకలవ్య మోడల్ పాఠశాలల, గిరిజన గురుకుల సిబ్బంది డాక్టర్ శరత్ ను అభినందించారు. గిరిజనుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ శరత్ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిండం హర్షణీయమన్నారు.



## బాలు, ఏఎన్ఆర్ స్మృతిలో

## 12 గంటల పాటు ఘనంగా సాగిన సినీ స్వరాభిషేకం

మిర్యాలగూడ సెప్టెంబర్ 22:- (వార్త మిర్రర్) ప్రముఖ గాయకులు కీ.శే బాలసుబ్రహ్మణ్యం, అక్కినేని నాగేశ్వరరావు స్మృతిలో మిర్యాలగూడ కళా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన్లో సినీ స్వరాభిషేకం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు ఏలే సత్యనారాయణ, జే.శ్రీనివాస చారి, ఏం.సత్యనారాయణ చారి, కందుకూరి సుదర్శన్, కే మురళీధర్, నవ్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రాంరంగారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలలో అక్కినేని నాగేశ్వర్రావు జయంతి, బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి పురస్కరించుకొని వారి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అక్కినేని నటించిన సినిమాలలో ప్రముఖ గాయకులు కీ.శే బాలసుబ్రహ్మణ్యం పాడిన పాటలను గాయని గాయకులు ఆలపించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 40 మంది గాయని గాయకులు రామ్రంగరావు, దుర్గా సౌజన్య, సుజాత, నాగమణి, శైలజ, సరస్వతి,విజయ, పావని, వెంకటరెడ్డి, సుదర్శన్, దయమని, ప్రశాంత్, వినోద్ పాల్గొని ఆలాపించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 7:30 వరకు కార్యక్రమం కొనసాగింది. కళాకారులు, కళాభిమానులు 150 మంది పాల్గొన్నారు.



## నూతన వస్త్ర రేమాండ్స్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక

దేవరకొండ సెప్టెంబర్ 22 వార్త మిర్రర్ :హైదరాబాద్ ఓంకార్ నగర్ లోని నూతన వస్త్ర రేమాండ్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,వస్త్ర రేమాండ్స్ షోరూం షాప్ ను ప్రారంభించి,షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.అనంతరం షాప్ యజమాని ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శిరందాసు కృష్ణయ్య,వెంకటేశ్వరరావు, యుగేందర్ రెడ్డి,షాప్ యాజమాన్య బృందం తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ పెద్దవూర మండల కన్వీనర్ జిల్లా సుమన్

పెద్దవూర సెప్టెంబర్ 22 వార్త మిర్రర్

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం నాడు పెద్దవూర మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ లో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గా జిల్లా సుమన్ కో కన్వీనర్ గా సత్యనారాయణ సాగర్ టౌన్ ఇంచార్జ్ గా ఈశ్వర్ కమిటీ సభ్యులు గా తరి అరుణ్ తరి ఎల్లేష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు మరియు నూతన మండల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ప్రేమ్ సాగర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏరియా జిఎం

మందమర్రి సెప్టెంబర్ 22: వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన3 పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏరియా జిఎం జి దేవేందర్ ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పాటు పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు

### సందడిగా లాలాపేట్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 22.... లాలాపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల 1994....95 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లాలాపేట కార్తిక గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగింది.29 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకోని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. వారు చేస్తున్న వృత్తి, ఉద్యోగాలు తెలుసుకొని వారికి పాఠాలు నేర్పిన గురువులు శరభలింగం, శ్యామ్యుల్, నర్సింగ్రావులను ఘనంగా సత్కరించి, వారి పట్ల గౌరవాన్ని చాటుకున్నారు.60 మంది విద్యార్థిని, విద్యార్థులు ఒకే చోట చేరడంతో సందడిగా నెలకొంది. ఇక నుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.




## తిరుమల తిరుపతి లడ్డు లో జరిగిన సంఘటన ప్రతీ ఒక్కరూ ప్రతిగాటించాలని

విశాఖపట్నం వార్త మిర్రర్ ,ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా ప్రతి హిందువు నడంబిగించాలని ప్రముఖ సంగాత అధ్యాపకులు భావరాజు విజయలక్ష్మి మరియు వేంకటేశ్వర స్వామి భక్తులు గోవింద నామ స్మరణ తో బీచ్ రోడ్డు కాళీమాత గుడి నుండి, అన్నమయ్య విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఇందులో విశ్వ హిందూ పరిషద్ సభ్యులు, అంతర్జాతీయ ఈవెంట్ దర్శకులు వీరు మామ కూడా పాల్గొని, మన హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలని కోరారు.

# జమిలి ఎన్నికల విధానాన్ని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు

### ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా, సిపిఎం నేతలు సయ్యద్ హాశం, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు అని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పానగల్లు ఒకటి, రెండు ,మూడు వార్డుల లో జరుగుతున్న సిపిఎం శాఖ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నుంచి ఒకే దేశం- ఓకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం . మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని, వాళ్ల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరన చేయడానికి ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. గత ఎన్నికల ముందు బిజెపి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాననిహామీ ఇచ్చి,హామీని తుంగలో తొక్కారన్నారు. రానున్న రోజుల్లో బిజెపిని గెలవకుండా అందరము శాయశక్తుల కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాముడు పేరుతో రాజకీయం చేస్తున్నారనిఆయన అన్నారు..గత ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలనువెంటనే అమలు చేయాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం6 గ్యారంటీలనుఅమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలోరైతు భరోసా, రుణమాఫీకొంతమంది మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన రైతులందరికీ కూడారుణమాఫీని వర్తింపజేయాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దేశంలోబిజెపి అనుసరిస్తున్నప్రజా వ్యతిరేక విధానాల ను తిప్పి కొట్టాలని అయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదలపై భారాలు మోపుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ప్రశ్నించే శక్తిలపైన, అభ్యుదయ వాదుల పైన దాడులు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నత్తనడకన అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం జాడలేవన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి అన్ని డిమాండ్ చేశారు మహాసభల ప్రారంభానికి ముందు ఆ పార్టీజెండాను సీనియర్ నాయకులు మైల యాదయ్య ఎగరవేశారు.. మహాసభలకు అధ్యక్షు వర్గంగా మైల యాదయ్య ఆకిటి లింగమ్మ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి , తుమ్మల పద్మ ,పట్టణ కార్యదర్శులకు సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండంపల్లి సరోజ ,రుద్రాక్ష శేఖర్ ,1 2 3 వార్డుల శాఖ కార్యదర్శిలు రుద్రాక్ష యాదయ్య , దండెంపల్లి దశరథ, రుద్రాక్ష రామచంద్రు, బుజ్జమ్మ,సాగర్ల మల్లయ్య,ఠాకూర్ కవిత, జానయ్య, నర్సింహ,ఉయ్యాల గోపయ్య, లక్ష్మీ, కళాకారులు గండమల్ల రాములు, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు

# ఐ అండ్ పి ఆర్ గైడ్ లైన్స్ కావాలి అని ఆంధ్ర రాష్ట్ర జై సభ్యులు విజ్ఞాపన



విశాఖపట్నం వార్త మిర్రర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులకు మహారాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలు జిఓ అమలు చేస్తుందో అదే తరహాలో అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసేందుకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఆంధ్ర కూటమి ప్రభుత్వం కూడా రాష్ట్రంలో యూట్యూబ్ న్యూస్ ఛానల్ కూడా గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని జై యూనియన్ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఆదివారం సాయంత్రం విశాఖ జీవీఎంసీ కార్యాలయం ఎదుట గాంధీ విగ్రహం వద్ద విశాఖ లో ఉన్న జై యూనియన్ యూట్యూబ్ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, యూట్యూబ్ జర్నలిస్టులకు అక్రిడేషన్స్ ఇవ్వాలని, మెడికల్ ఇన్సూరెన్స్, ఇంటి పట్టాలు, ఇంటి స్థలాలు నిరుపేద జర్నలిస్టులకు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ (జై) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.సంజయ్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం యూట్యూబ్ జర్నలిస్టుల సంక్షేమానికి జీఓ విడుదల చేసి అమలు చేస్తుందో అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టు సంక్షేమానికి జీవో విడుద చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కూడా యూట్యూబ్ జర్నలిస్టులను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సన్నద్ధమవుతుందని తెలిపారు. కూటమిప్రభుత్వం ఏర్పాటుకు యూట్యూబ్ జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ మేరకు ప్రజా గళంలో విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీల అమలు చేసేందుకు చొరవ చూపాలని కోరారు. జై యూనియన్ అధ్యక్షుడు యు.వి.రావు మాట్లాడుతూ ఇటీవల విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేష్ కు జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ (జై) యూనియన్ వినతిపత్రం అందజేసేమని, దీనిపై వెంటనే కూటమి ప్రభుత్వం నుండి సానుకూల స్పందన జై యూనియన్ అందిందని తెలిపారు. యూట్యూబ్ జర్నలిస్టు చానల్లకు ప్రభుత్వం గుర్తించాలని, అక్రిడేషన్ ఇవ్వాలని, ఐ అండ్ పిఆర్ ప్రకటనలు యూట్యూబ్ ఛానల్ కు ఇవ్వాలని, యూట్యూబ్ జర్నలిస్టులకు కూడా చట్టబద్ధత కల్పించాలని, యూట్యూబ్ జర్నలిస్టుల శ్రమను కూటమి ప్రభుత్వం గుర్తించాలని కోరారు. జై యూనియన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పూడి యాకూబ్ ( అరుణ్) జిల్లా వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె యూనియన్ యూట్యూబ్ జర్నలిస్టులు జై విశాఖ కార్యదర్శి ఎంజీఆర్, అప్పలరాజు, సూర్యనారాయణ, మహిళా జర్నలిస్టు నిషా, గౌస్ సమీర్, మూర్తి, రమేష్ చంద్ర , రామచంద్రరాజు, శంకర్రావు, మధు, డాక్టర్.అప్పలరాజు, మహేష్ పలువురు యూట్యూబ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి డివిజన్ లోని మధుర నగర్ కాలనీలో మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకురాలు

**- మహబూబ్నగర్ ఎంపీ ఎంపీ శ్రీమతి అరుణ గారు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గడపగడపకి తిరిగి సభ్యత్వ నమోదు చేశారు.**



ఈ సందర్భంగా శ్రీమతి డికె అరుణ గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద సభ్యత్వం కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రజలు అందరూ స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని ముఖ్యంగా మైనారిటీలు, మహిళలు యువత డాక్టర్లు ఇంజనీర్లు లాయర్లు పారిశ్రామివేత్తలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. దేశంలో సుపరిపాలన కావాలని, మోడీ గారి నాయకత్వంలో వికసిత్ భారత నిర్మించాలని వన్ నేషన్ వన్ ఎలక్షన్ నినాదంతో దేశాన్ని అభివృద్ధి పరచాలని ఒక బలమైన శక్తివంతమైన దేశంగా ప్రపంచ పటంలో భారతదేశం ముందుండాలని డీకే అరుణ గారు పేర్కొన్నారు ఇక్కడ సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా జోరుగా జరుగుతుందని ఇదే స్ఫూర్తితో ముందుకి కొనసాగించాలని నిర్వాహకురాలు మేకల కీర్తి హర్ష కిరణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, సభ్యత్వ నమోదు సహ ఇంచార్జ్ వందే వరుణ్, మాజీ కార్పొరేటర్ శ్రీమతి మేకల సుజాత, జిల్లా సభ్యత కన్వీనర్ కనకట్ల హరి,సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, , ఓబీసీ రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్, బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు హనుమంతు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అనిత, డివిజన్ అధ్యక్షురాలు లావణ్య, నాగరాణి, భాగ్యమ్మ, యాదమ్మ, సీనియర్ నాయకులు ఆనంద్,ప్రతాపు, ఖయ్యూం, దేవుడు కుమార్,నాగరాజు, దేవేందర్, స్వర్గం నాగేంద్ర, గణేష్, వనమాల శ్రీనివాస్, బిక్షపతి, కవితా,సౌజన్య, లతా,మేరీ,కావ్య,రెజీనా తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు బెస్ట్ పెట్టుబడి పథకాలు ఇవి.. ప్రభుత్వ భద్రత, పైగా పన్ను రహితం



సీనియర్ సిటిజెన్స్ దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ఎందుకంటే వారికి పరిమిత ఆదాయ వనరులు ఉంటాయి. కేవలం పింఛన్ పైనే ఆధారపడాల్సి ఉంటుంది. పైగా ఆసమయంలో వారికి ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. వారి రోజువారీ అవసరాలతో పాటు ఆస్పత్రి, మందుల ఖర్చులు పెరుగుతాయి. ఈ క్రమంలో మంచి రాబడినిచ్చే పథకాలలో పెట్టుబడి పెట్టడం మంచి నిర్ణయం.జీవితంలో పొదుపు అనేది చాలా అవసరం. ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాలి. అదే సమయంలో పొదుపు చేసిన మొత్తాన్ని ఏదైనా మంచి పెట్టుబడి పథకంలో ఇన్వెస్ట్ చేయాలి. అప్పుడే ఆ పొదుపు సార్థకత వస్తుంది. ముఖ్యంగా సీనియర్ సిటిజెన్స్ దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ఎందుకంటే వారికి పరిమిత ఆదాయ వనరులు ఉంటాయి. కేవలం పింఛన్ పైనే ఆధారపడాల్సి ఉంటుంది. పైగా ఆసమయంలో వారికి ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. వారి రోజువారీ అవసరాలతో పాటు ఆస్పత్రి, మందుల ఖర్చులు పెరుగుతాయి. ఈ క్రమంలో మంచి రాబడినిచ్చే పథకాలలో పెట్టుబడి పెట్టడం మంచి నిర్ణయం. అయితే పెడుతున్న పెట్టుబడికి అధిక రాబడి రావడంతో పాటు దానిపై పన్ను ప్రయోజనాలు కూడా ముఖ్యం. అందుకే మీకు పన్ను ప్రయోజనాలను అందించే బెస్ట్ పథకాలను పరిచయం చేస్తున్నాం. ప్రభుత్వ మద్దతుతో నడిచే పథకాలు కాబట్టి మీ పెట్టుబడికి భద్రత, భరోసా కూడా ఉంటుంది.సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీఎస్ఎస్)..ఇది ప్రభుత్వ-మద్దతుగల పెట్టుబడి పథకం. సీనియర్ సిటిజన్లు తమ పొదుపులను పెంచుకోవడానికి సురక్షితమైన, నమ్మదగిన మార్గం ఇది. వడ్డీ రేటును ఆర్బీఐ ద్రవ్య ప్రణాళిక కమిటీ ప్రతి త్రైమాసికానికి సమీక్షిస్తుంది.ఈ పథకంలో ప్రస్తుతం ఏడాదికి 8.2శాతం వడ్డీ వస్తుంది.పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)ఈ పథకం15 ఏళ్ల లాక్-ఇన్ పీరియడ్తో దీర్ఘకాలిక, ప్రభుత్వ మద్దతు గల పథకం. పన్ను ప్రయోజనాలు, మూలధన రక్షణను అందిస్తుంది. సంపాదించిన వడ్డీ పన్ను రహితం. పన్ను ప్రయోజనాలు, దీర్ఘకాలిక వృద్ధితో తక్కువ-రిస్క్ కోరుకునే పెట్టుబడిదారులకు పీపీఎఫ్ అనుకూలంగా ఉంటుంది. పదవీ విరమణ కార్పస్ను నిర్మించడానికి లేదా భవిష్యత్తు కోసం పొదుపు చేయడానికి ఇది మంచి ఎంపిక. ప్రస్తుతం ఏడాదికి 7.1శాతం వడ్డీ అందిస్తోంది. ఫిక్స్డ్ డిపాజిట్లు..వివిధ పదవీకాల ఎంపికలతో బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇతర ఆర్థిక సంస్థలు ఈ ఎఫ్డీలను నిర్వహిస్తాయి. ఇవి హామీతో కూడిన రాబడి, లిక్విడిటీని అందిస్తాయి. వడ్డీ ఆదాయం పన్ను పరిధిలోకి వస్తుంది. కానీ బ్యాంకులు తరచుగా సీనియర్ సిటిజన్లకు అధిక రేట్లను అందిస్తాయి. అయితే ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సీ కింద ఆదాయపు పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుంది. మీరు రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడులపై పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. ఇది ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్తో వస్తుంది. సీనియర్ సిటిజన్లు కూడా నిర్దిష్ట పన్ను ప్రయోజనాలను పొందుతారు. దీనిపై వడ్డీ రేటు బ్యాంకును బట్టి 8 నుంచి 8.5శాతం వరకూ ఉంటుంది. సీనియర్ సిటిజెన్స్ కు మరో 50బీపీఎస్ ఎక్కువగా ఉంటుంది.ప్రభుత్వ బాండ్లు..ప్రభుత్వం జారీ చేసే దీర్ఘకాలిక బాండ్లు భద్రతను, స్థిరమైన రాబడిని అందిస్తాయి. నిర్దిష్ట బాండ్ స్కీమ్పై ఆధారపడి పన్ను రహిత వడ్డీ లేదా ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. దీనిపై వడ్డీ రేటు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. సాధారణంగా సంవత్సరానికి 7 నుంచి 8శాతం వరకూ ఉంటుంది.నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) పన్ను ప్రయోజనాలతో దీర్ఘకాల పదవీ విరమణ పొదుపు కోసం రూపొందించిన పథకం ఇది. పదవీ విరమణ తర్వాత పెన్షన్ అందిస్తుంది. పెట్టుబడి ప్రధానంగా ఈక్విటీ, కార్పొరేట్ బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీల మిశ్రమంలో ఉంటుంది. యాన్యుటీని కొనుగోలు చేయడానికి కార్పస్లో కొంత భాగాన్ని తప్పనిసరిగా ఉపయోగించాలి. ఇది పన్ను విధించబడుతుంది. దీనిపై వడ్డీ రేటు 8 నుంచి 12శాతం వరకూ మార్కెట్ పరిస్థితులకు లోబడి ఉంటుంది.

ఔషధ గుణాల కీరదోస.. కర్షకుల గోస తీరుస్తున్నది. ఆహార పంటగానే కాదు.. వాణిజ్య పంటగానూ విరివిగా సాగవుతున్నది. తక్కువ రోజుల్లోనే చేతికి వస్తూ.. రైతులను లాభాల బాట

పట్టిస్తున్నది. దీనికి మార్కెట్‌లో ఏడాదంతా గిరాకీ ఉంటున్నది. అదే సమయంలో మంచి ధర కూడా పలుకుతున్నది. ఒకప్పుడు వేసవికి ముందే కీరదోసను పండించేవారు. కానీ, ఇప్పుడు ఏడాదంతా సాగు చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో ఈ పంటను ఎక్కడైనా సాగు చేసుకోవచ్చు. అయితే, పాలీహౌజుల్లో పండిస్తే.. ఏడాదంతా మంచి దిగుబడి సాధించవచ్చు. అంతేకాకుండా, కాయలను ఆకర్షణీయమైన రంగు, నిర్దిష్ట ఆకారంలో పొందవచ్చు. దీనివల్ల మార్కెట్‌లో మంచి ధర సొంతం చేసుకోవచ్చు.

# గోస తీర్చే.. కీరదోస!



అనుకూలం : మురుగు నేలలు కాకుండా, అన్ని రకాల నేలల్లోనూ కీరదోసను సాగు చేసుకోవచ్చు. ఎర్ర గరప నేలలు అత్యంత అనుకూలం. ఉదజని సూచిక 5.5 నుంచి 6.5 శాతం ఉంటే దిగుబడి ఎక్కువగా వస్తుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 24 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్య ఉండే వాతావరణం అనుకూలంగా ఉంటుంది.

కీరదోసలో రకాలు : కీరదోసలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. వాణిజ్య సరళిలో సాగుకు ఈ మూడు రకాలూ అనుకూలమే. అయితే, పాలీహౌజ్‌లో సాగుకు 'పార్థినోకార్పిక్' రకాలు అత్యంత అనుకూలంగా ఉంటాయి. ఇందులోనూ సలిన్, అలామిర్, సన్‌కియాన్ వంటి రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉన్నది.

మడుల తయారీ : కీరదోస సాగు కోసం మొదటగా మడులను ఏర్పాటు చేసుకోవాలి. 90 సెం.మీ వెడల్పు, 40 సెం.మీ ఎత్తు ఉండేలా బెడ్లను తయారు చేసుకోవాలి. ఒక్కో బెడ్ మధ్య 50 సెం.మీ దూరం ఉండేలా చూసుకోవాలి. ఎకరానికి కిలో నుంచి కిలోన్నర దాకా విత్తనాలు అవసరం అవుతాయి. సాగుకోసం హరిత గృహాల్లో ప్లగ్ ట్రేలలో పెంచిన 30 రోజుల వయసు కలిగిన నారును ఎంచుకోవాలి.



మొక్కలు నాటడం : వరుసల మధ్య 75 సెం.మీ. వరుసలోని మొక్కల మధ్య 45 సెం.మీ. ఎడం ఉండేలా మల్చింగ్ షీట్‌పై వేరుతోపాటు మొక్కలను నాటుకోవాలి.

సాగు పద్ధతులు : పాలీహౌజుల్లో రెండు పద్ధతుల్లో కీరదోసను సాగు చేయవచ్చు. అందులో ఒకటి వర్టికల్ కార్డాన్ పద్ధతి, రెండోది కార్డాన్ పద్ధతి.

సస్యరక్షణ : కీరదోస సాగులో ప్రధానంగా పేనుబంక కనిపిస్తుంది. ఈ పురుగులు ఆశిస్తే.. ఆకులు ముడుచుకొని పోతాయి. ఆకుల మీద తేనెలాంటి పదార్థం విసర్జించడం వల్ల మసి ఏర్పడుతుంది. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 1 గ్రా. ఎసిఫేట్ లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. అదేవిధంగా తామరపురుగు ఆశిస్తే.. ఇవి ఆకులపై రసాన్ని పీల్చి ఆకుల ఆకారాన్ని మార్చేస్తాయి. దీని నివారణకు లీటర్ నీటిలో 0.3 మి.లీ. స్పైనోసాడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. కొన్నిచోట్ల ఎర్రనల్లి పురుగులు ఆశించి, ఆకుల రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల ఆకులు పాలిపోతాయి. ఆకుల అడుగు భాగాన ఎర్రటి బూజుతో



నిండిన పురుగుల గుంపులను నివారించేందుకు.. లీటర్ నీటిలో 3 మి.లీ. డైకోఫాల్ కలిపి పిచికారీ చేయాలి. వారం వ్యవధిలో లీటర్ నీటికి 1 మి.లీ. ప్రాపర్‌గైట్ కలిపి పిచికారీ చేసుకోవాలి.

తెగుళ్లు : కీరదోస తోటల్లో ఎక్కువగా సెర్కొస్పొరా ఆకుమచ్చ తెగుళ్లు వస్తాయి. దీనివల్ల ఆకుల మీద చిన్న గుండ్రని మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటర్ నీటికి 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు సోకడం వల్ల ఆకుల అడుగు భాగాన బూడిద రంగు మచ్చలు ఏర్పడతాయి. అవి క్రమేణా ఆకుల పైభాగానికి చేరుతాయి. తర్వాత ఆకులు ఎండిపోతాయి. దీనిని నివారించేందుకు లీటర్ నీటిలో 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 గ్రా. మెటలాక్సిల్ కలిపి పిచికారీ చేయాలి. వెర్రి తెగులు వల్ల ఆకులు ముడుచుకుని వంకరలు తిరుగుతాయి. తీగలు కురుచగా గిడసబారి, మొక్కల ఎదుగుదల లోపిస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల్లో పూత, కాయ ఏర్పడదు. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 2 మి.లీ. ఫ్రిపోనిల్ లేదా 2 మి.లీ. మెటాసిస్టాక్స్ కలిపి పిచికారీ చేయాలి.

దిగుబడి : మొక్కలు నాటిన 45 నుంచి 65 రోజుల్లో పంట కోతకు వస్తుంది. లేత ఆకుపచ్చగా ఉన్న కాయలను మాత్రమే కోయాలి. ఊర బెట్టడానికి వాడే కీరదోసలను 5 సెం.మీ కన్నా తక్కువ పొడవు ఉన్నప్పుడే కోసుకోవాలి. ముక్కలకు వాడే కీరదోస 4 సెం.మీ. కన్నా తక్కువ పొడవు ఉండేలా చూసుకోవాలి. ఒక మొక్కకు సరాసరి 8 కిలోల దిగుబడి వస్తుంది. ఇలా పాలీహౌజ్‌లో హైబ్రీడ్ రకాలను సాగు చేస్తూ ఎకరానికి 30 టన్నుల దిగుబడి పొందవచ్చు.

వర్టికల్ కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ప్రతి బెడ్‌పైనా రెండు వరుసల్లో మొక్కలు పెంచాలి. మొక్కలు నిటారుగా మడిపైన 10 అడుగుల ఎత్తులో సమాంతరంగా కట్టిన తీగ వరకూ పెరగనివ్వాలి. తీగకు తాకిన వెంటనే మొక్క తల భాగాన్ని తుంచేయాలి.

కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ఎదిగే మొక్కల కొనభాగం తీగను తాకి.. 1-2 ఆకులు వచ్చిన తర్వాత కొనభాగాన్ని తుంచేయాలి. దానికింద నుంచి వచ్చిన రెండు పక్క కొమ్మలను కిందికి పాకించాలి. ఈ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల దిగుబడులు పెరుగుతాయి.

డ్రిప్ పైపులు : కీరదోస సాగులో నీటి యాజమాన్యాన్ని తప్పకుండా పాటించాలి. ఇందుకోసం 16 ఎం.ఎం వ్యాసం ఉండి, ప్రతి 45 సెం.మీ వద్ద గంటకు రెండు నుంచి నాలుగు లీటర్ల దాకా నీటి చుక్కలను విడుదల చేసే ఇన్‌లైన్ డ్రిప్ పైపులను ఎంచుకోవాలి. వీటిని మడి మధ్యభాగంలో పరుచుకోవాలి. 1.2 మీ వెడల్పు, 35 నుంచి 100 మైక్రాన్ల మందం ఉన్న పాలిథిన్ మల్చింగ్ షీట్లను మడులపై కప్పాలి. మల్చింగ్ షీట్‌పై 75%శ%45 సెం.మీ ఎడంలో 5 సెం.మీ వ్యాసంలో రంధ్రాలు చేయాలి.



## కోళ్లలో.. ఫౌల్ టైఫాయిడ్

పెరటి కోళ్లతోపాటు ఫారం కోళ్లలోనూ అధిక మరణాలు కలిగించే వ్యాధి.. ఫౌల్ టైఫాయిడ్. సాల్మొనెల్లా గాలిసేరియం అనే బ్యాక్టీరియా ద్వారా ఇది వ్యాపిస్తుంది. వ్యాధి సోకి చనిపోయిన



కోళ్లలో 3 నెలల వరకు బ్యాక్టీరియా జీవించే ఉంటుంది. నీళ్లు, దాణాతోపాటు దాణా పాత్రలు కలుషితం కావడం వల్ల ఈ వ్యాధి ప్రబలుతుంది. వ్యాధికి గురైన కోళ్లు, చనిపోయిన పిల్లలు, ఈగల ద్వారా ఒకదాని నుంచి మరో దానికి వ్యాప్తి చెందుతుంది. పెద్ద పక్షుల్లో లక్షణాలు కనిపించకపోయినప్పటికీ, వ్యాధి వ్యాప్తికి కారణం అవుతాయి. పక్షుల శరీరంలోకి చేరిన బ్యాక్టీరియా.. 'ఎండోటాక్సిన్' అనే విషపదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది ఎర్రరక్తకణాల మీద ప్రభావం చూపుతుంది. ఫలితంగా కోళ్లలో రక్తహీనత వచ్చి, వాటి బరువు తగ్గుతుంది. గుడ్ల ఉత్పత్తి పైనా ప్రభావం పడుతుంది.

లక్షణాలు : పక్షుల్లో ఈ వ్యాధి తీవ్రత దశలవారీగా ఉంటుంది. కొన్ని పక్షులు ఎలాంటి లక్షణాలు లేకుండానే చనిపోతుంటాయి. ఎక్కువగా 'పుల్లోరం' లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధికి గురైన కోళ్లు బక్క చిక్కిపోతాయి. ఈకలు రాలిపోతాయి. చనిపోయిన కోళ్ల కాలేయం, గుండె కండరాలలో నెక్రోసిస్ (ఎముకలు, శరీర భాగాలు చచ్చుబడి పోవడం) లక్షణాలు గమనించవచ్చు. గుండె చుట్టూ ఫైబ్రస్ పొర అతుక్కుని ఉంటుంది.

చికిత్స : వ్యాధికి గురైన కోళ్లకు యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష చేసి.. దానికి సరిపోయే యాంటీ బయాటిక్ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. 'పుల్లోరం' వ్యాధికి ఉపయోగించే ఔషధాలను కూడా ఉపయోగించవచ్చు.

## రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం..



ఎ రొయ్యలను చాలామంది ఇష్టంగా తింటూంటారు. రొయ్యలతో కూర వండుకోవడమే కాకుండా ఫ్రై, బిర్యానీ.. ఇలా చాలా వంటకాలు తయారు చేస్తారు. చాలా రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యాన్నిస్తాయి. రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం సంపాదించవచ్చునంటున్నారు నిపుణులు. చాలా ప్రాంతాల్లో కృత్రిమ చెరువులు తవ్వి రొయ్యలను పెంచుతూ లాభాలను గడిస్తున్నారు. ఈ నేపథ్యంలో రొయ్యల పెంపకం ఎలా చేపట్టాలి..? అధిక ఆదాయం రావాలంటే ఏం చేయాలి..? అనే విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

### చెరువుల నాణ్యత

రొయ్యల పెంపకంలో చెరువుల నాణ్యత చాలా ప్రాధాన్యం ఉంటుంది. చెరువు మురుగునీరు, ఇన్లెట్‌తో ఉండాలి. పెంచుకోవాలనుకున్న రొయ్యలు నాణ్యత ఉండేలా చూసుకోవాలి. రొయ్యలు తినడానికి ఆల్గే, క్రిమి లార్వా అందిస్తుండాలి. కొత్తగా తవ్విన చెరువులతో తొలి సంవత్సరం అధిక ఆదాయం రాదు. అంతమాత్రానా నిరుత్సాహానికి గురవ్వొద్దు. చెరువు నీళ్లు రసాయనాలు, హానికరమైన బ్యాక్టీరియా లేకుండా చూసుకోవాలి. చెరువులో చేపలు, ఇతర ఉభయచరాలు లేకుండా జాగ్రత్తపడాలి. నీటి పీహెచ్ బ్యాలెన్స్ 10 కంటే తక్కువగా ఉండేలా గమనించాలి. నీటిలో రోజంతా నడిచేలా ఎరేటర్ జోడించాలి.

### ఈ ఆహారాలు ఇవ్వాలి..

రోజుకు రెండుసార్లు రొయ్యలకు తిండి వేయాలి. 38 శాతం ప్రొటీన్ కలిగిన గుళికలు, ఆల్గే, క్రిమి లార్వా, పాచిని రొయ్యలు తింటాయి. ఆహారం ఎంత ఎక్కువగా వేస్తే అంత బాగా రొయ్యలు వృద్ధిచెందుతాయి. చెరువు నీటిని ఎప్పటికప్పుడు మారుస్తుండాలి.

### రొయ్యల రకాలు..

ప్రస్తుతం 300 జాతుల రొయ్యలు మార్కెట్లో ఉన్నాయి. పింక్, తెలుపు, గోధుమ, ఎరుపు రంగులుగా వీటిని వర్గీకరించారు. గులాబీ రంగుల జాతిని సీ ఫుడ్ కౌంటర్ వెనుక చూస్తారు. పచ్చిగా ఉన్నప్పుడు గులాబీ రంగులో ఉంటాయి. గులాబీ రంగులో ఎక్కువ రుచి ఉంటుంది. వాటిల్లో ఎక్కువ అయోడిన్ ఉంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038